# ముఖ్యమంత్రిని కలిసిన గుజ్జుల మహేష్



తలకొండపల్లి జనవరి01 (ప్రజాజ్యోతి): నూతన సంవత్సరం పుర స్కరించుకొని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్‌లో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మం డల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రికి శా లు వాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు ం ముఖ్య మంత్రితో పలు విషయాలను చర్చించినట్లు ఆయన పేర్కొన్నా రు .తలకొం డపల్లి అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని గుజ్జుల మహేష్ ముఖ్యమంత్రిని కోరారు.

వివరాలు 8లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 2 జనవరి 2026
www.prajajyothinews.com



# వృద్ధాశ్రమాలు లేని ...
# సమాజం రావాలి

సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను ఆడంబరాలకు దూరంగా, సేవాభావంతో జరుపుకోవాలన్న సంకల్పంతో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ గురువారం నిరాడంబరంగా న్యూ ఇయర్‌ను గడిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి కరా?నలోని ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ ృద్ధాశ్రమం, హెల్త్‌కేర్ సెంటర్‌ను ఆయన సందర్శించారు.అక్కడ ఆశ్రయం పొందుతున్న 48 మంది వ ృద్ధులకు పోలీస్ అధికారులతో కలిసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, కొంతసేపు ఆత్మీ యంగా గడిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలియజేశారు.నెల రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియ ్‌ర్ నటి పావలా శ్యామలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ తీసుకుని ఆర్కే ఫౌండేషన్ హెల్త్‌కేర్ సెంటర్‌లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న సీపీ సజ్జనర్, మానవతా ద ృక్పథంతో స్పందించిన ఏసీపీ రమేష్‌ను ప్రత్యేకంగా అభినంది ంచారు. అనంతరం ఆశ్రమంలో చికిత్స పొందుతున్న

వివరాలు 7లో..



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి

-నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శంషాబాద్ నాయకులు

## కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వివిధ శాఖల జిల్లా అధికారులు



వికారాబాద్ ప్రతినిధి,జనవరి01(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కారాృలయంలో పనిచేస్తున్న వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపరింటెండెెంట్లు, తహసీల్దార్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రెసా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం తరపున కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రెసా డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్వో మాంగీలాల్, ఆర్డీఓ వాసుచంద్రతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా ..



వివరాలు4లో..

# అత్తాపూర్ లో జింక మాంసం కేసులో నిందితుడి రిమాండ్

**- పరారీలో మరో నిందితుడు**
**- వన్యప్రాణుల జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవు**
**- శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేశం**






**రాజేంద్రనగర్, జనవరి 01 (ప్రజా జ్యోతి)** వన్యప్రాణుల జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేశం హెచ్చరించారు.గత నెల 28వ తేదీన అత్తాపూర్లో జింక మాంసం కలకలం కేసులు ఛేదించిన శంషాబాద్ ఫారెస్ట్ అధికారులు.శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేశం తెలిపిన వివరాల ప్రకారం గత నెల 28వ తేదీన అత్తాపూర్లో జింక మాంసం విక్రయిస్తూ ఎస్ఓటి పోలీసులకు పట్టుబట్ట నిందితున్ని ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగింది. దీనిపై వన్యప్రాణుల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ పిల్లర్ నంబర్ 233 వద్ద చికెన్ షాప్ నిర్వహిస్తున్న మొహమ్మద్ ఇరానే ఉద్దీన్ జింక మాంసాన్ని చికెన్ షాప్ లో విక్రయిస్తున్నట్లు తెలిపారు అతని అరెస్టు చేసి విచారించగా బహదూర్పురకు చెందిన మహమ్మద్ అబ్బో అసలు అనే వ్యక్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పెబ్బేరు నుండి జింకను తీసుకువచ్చి కిలోకి 800 చొప్పున చికెన్ షాప్ నిర్వహిస్తున్న ఇరానే ఉద్దీన్ కు విక్రయించాడు. ఆ జింకను ఇరానేుద్దీన్ కోసి జింక మాంసాన్ని అమ్ముతున్నట్లు నిందితుడు మహమ్మద్ ఇరానే ఉద్దీన్ అంగీకరించడంతో అతనిపై వన్యప్రాణుల రక్షణ చట్టం 1972 రిసెప్షన్ ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. ఎటుగా ఉన్న మరో నిందితుడు మహమ్మద్ అబూ అసన్ పరారీలో ఉన్నాడని అతని త్వరలో అరెస్టు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.వన్యప్రాణులు రక్షణ చట్టం ప్రకారం జింక మాంసం తెచ్చుకోవడం, జింకను తెచ్చుకోవడం గాని, ఉంచుకున్న చట్ట ప్రకారం నేరమన్నారు. నిబంధనలను విరుద్ధంగా జింక మాంసం విక్రయిస్తే ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 25వేల జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు. వన్యప్రాణుల రక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. ఎవరైనా అక్రమ వేట లేదా మాంసం విక్రయం గురించి సమాచారం ఉంటే అడవి శాఖ అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా చెట్లను నరికితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, చెట్లు నరకాలంటే కచ్చితంగా అటవీ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సయ్యద్ కమాలుద్దీన్, గగన్ పహాడ్ బీట్ ఆఫీసర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సీపీఓలో నూతన సంవత్సరం వేడుకలు

**- ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**-సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్**






**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి)**:2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్,జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, డీసీపీలు, పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్లోని ఆడిటోరియంలో కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ... డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించిన సిబ్బందిని ముందుగా సీపీ అభినందించారు. పోలీస్ సిబ్బంది అంకితభావంతో పోలీసు విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించా లన్నారు ప్రజలందరికీ సీపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్ ., మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, విమెన్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా వీర్లపల్లి శంకర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన శశినాయక్

షాబాద్ జనవరి 1(ప్రజా జ్యోతి) నూతన సంవత్సరం సందర్భంగా వీర్లపల్లి శంకర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన శశి నాయక్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకులకి భవిష్యత్ లో మంచి అవకాశం ఉంటుందని, యువత రాజకీయంలోకి వస్తే సమాజాన్ని అదుతేంగా తీర్చిదిదొచు అని తెలిపారు



## జిల్లా కలెక్టర్ గారిచే టీజీఓ హైదరాబాద్ జిల్లా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి)**: హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మెజిస్ట్రేట్ అండ్ కలెక్టర్ దాసరి హరిచందన ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్లు కదిరన్ ఐఏఎస్, జితేందర్ రెడ్డి ఐఏఎస్ చే హైదరాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.టీజీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు యం బి కృష? యాదవ్,కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, అసోసియేట్ అధ్యక్షులు ఆశన్న, ట్రెజరర్ ఎం వి రమణ, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటాచారి, జాయింట్ సెక్రటరీ విద్యాసాగర్,గౌస్, పబ్లిసిటీ సెక్రటరీ మంచాల రవీందర్,శ్రవణ్ రెడ్డి,సభ్యులు మల్లికార్జున్ రెడ్డి,ఘంటాం, కోటాజి, సురేందర్, రాజేందర్,శ్రీరాం, చంద్రజ్యోతి, కేదారేశ్వరి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అభివృద్ధిలో హైదరాబాద్ జిల్లాను ఇంకా ముందుకు తీసుకెళ్లేలా గెజిటెడ్ అధికారుల సహకారం కృషిని కొనియాడారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి

**-నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శంషాబాద్ నాయకులు**



**రాజేంద్రనగర్, జనవరి 01 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శంషాబాద్ మున్సిపాలిటీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పార్టీలకతీతంగా అన్ని మున్సిపాలిటీలు, మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనారు. నియోజకవర్గంలో మౌలిక వసతులు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సరఫరా లాంటివి అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నాను అన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలను అందరికీ త్వరితగతన అందించడంలో ఎనలేని కృషి చేశారన్నారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు దేవుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్,నాయకులు నీరటీ రాజు ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్, చెన్నం అశోక్, జహంగీర్ ఖాన్,శ్రీకాంత్ గౌడ్, ప్రబ ాకర్,ప్రవీణ్ గౌడ్,జగన్ గౌడ్, మహేందర్ ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్,రాంనాథ్,వెంకటేష్ గౌడ్, బంటి,రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ

**పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు**



**రాజేంద్రనగర్, జనవరి 01 (ప్రజా జ్యోతి)** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోనల్ కమిషనర్ కే. చంద్రకళ హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పూలబుకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాగం నాగేందర్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు అభిమానులు





**శేరిలింగంపల్లి,జనవరి 01 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరం ను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోని పలు కాలనీల అసోసియేషన్ వారు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు శేరి లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మీరు తల ఎట్టిన ప్రతి పని విజయం సాధించాలని, మీ ఇంటిల్లిపాదికీ సుఖసంతోషా లను,ఆరోగ్య ఐశ్వర్యాలను అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సిద్ధి దాత్రి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఘనంగా





**బోయిన్‌పల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఒకటో వార్డు బోయిన్‌పల్లిలోని సిద్ధి దాత్రి దేవాలయంలో గురువారం శశి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోర్డ్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై అయ్యప్ప స్వామి వారికి నెయ్యి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గురుస్వాములు జంపన ప్రతాప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూజ అనంతరం స్వామి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

# సైబరాబాద్‌లో ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

### - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్
### -ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్
### -ఐటీ కారిడార్ లో ఫ్రీ షటిల్ బస్ సర్వీసులు





**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు,నిరంతర నిఘా,క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి. డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్, తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు.సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు 2025 డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ పోలీసులు 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 928 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు.వాహనాల వారీగా చూస్తే.. మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 695 ద్విచక్ర వాహనాలు, 31 మంది త్రిచక్ర వాహనాలు, 199 ఫోర్ వీలర్ వాహనాలు, 3 భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని, మోటారు వాహనాల చట్టం%--%1988లోని సెక్షన్ 19 ప్రకారం సస్పెన్షన్ నిమిత్తం సంబంధిత ఆర్‌టీఏలకు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు.కేసులు నమోదైన వారిలో 419 మంది రక్తంలో ఆల్కహాల్ మోతాదు 100 మి.గ్రా/100 మి.లీ.కు మించి ఉండగా, 35 మంది వద్ద 300 మి.గ్రా/100 మి.లీ.కు పైగా, మరో 5 మంది వద్ద అత్యంత అధికంగా 500 మి.గ్రా/100 మి.లీ.ను మించిన స్థాయిలో నమోదైంది. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి.న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా సైబరాబాద్ పరిధిలో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు.న్యూ ఇయర్ సందర్భంగా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులసమన్వయంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఉచిత షటిల్ సేవలను ఏర్పాటు చేశారు. సమీప మెట్రో స్టేషన్లు, నిర్దేశిత క్యాబ్ పికప్ పాయింట్లకు ఈ సేవలు అందించడంతో వేడుకల ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా తగ్గింది. ఫలితంగా కీలక రహదారి మార్గాల్లో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై జీరో టాలరెన్స్ విధానంలో భాగంగా ప్రత్యేక దృష్టితో డ్రంక్ డ్రైవింగ్ చర్యలు ఏడాది పొడవునా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా

### - జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అస్మత్‌పేట్ 264 డివిజన్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు





**బోయిన పల్లి , జనవరి 1 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ జన్మదిన వేడుకలను అస్మత్‌పేట్ 264 డివిజన్ మైనార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలు అస్మత్‌పేట్ దుబాయ్ గేట్ షేర్ గల్లి, ఫాతిమా మజీద్, బడి మజీద్, స్టార్ పాయింట్ హొటల్, అంజానగర్, అబ్రార్ మజీద్ ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి.అల్తాఫ్ రాజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ యుద్ధం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనకు శాలువా, పూలమాలలతో ఘనస్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ చేతుల మీదుగా 100 కిలోల భారీ కేక్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజల్లో నిత్యం ఉండి సేవ చేస్తున్న నాయకుడిగా ముద్దం నర్సింహ యాదవ్ భవిష్యత్తులో మరింత రాజకీయంగా ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అల్తాఫ్ రాజ్, షరూద్దీన్ బాయ్, షాద్ ఖురేషి, ముస్తఫా ఖురేషి, అశోక్ అన్నా, ఫిరోజ్ భాయ్, నదీమ్ భాయ్, ఇలియాజ్ భాయ్ తదితర మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రామడుగు వెంకట్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులు



**బోయిన్ పల్లి, జనవరి 1.(ప్రజాజ్యోతి):** మృదుస్వభావి, సీనియర్ జర్నలిస్ట్ రామడుగు వెంకట్ పుట్టినరోజు సందర్భంగా గురువారం బోయినపల్లి ఆయన నివాసంలో ఆత్మీయ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, రమేష్, వంశీ, వాసు మీసాల ఐలేష్ కలిసి రామడుగు వెంకట్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు. జర్నలిజం రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, సహచరులు అభినందనలు తెలిపారు .ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు.

# పెద్ద తుప్పర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్ నియామకం

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలి**

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 01 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చేపూరి ప్రవీణ్ కుమార్ ను నియమించారు. పెద్ద తుప్పర గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువలతో సన్మానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ తో పాటు నాయకులు కష్టపడి పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలని అన్నారు. పార్టీలో కొత్త పాత అని తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొద్దం అంజయ్య,అశోక్, దిద్యాల అశోక్,యాదయ్య,, ఎండి గౌస్,సురేష్ గౌడ్,మధున చారి,కేతెవత్ శ్రీనివాస్, ఇంద్రా రెడ్డి, విద్యా చరణ్,ఎండి హజి పాషా తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో సెలూన్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, జనవరి 01 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మధుర నగర్ రాల్లగూడ రోడ్ లో యూఎస్ రోహిత్ సాయి ఏర్పాటు చేసిన కింగ్స్ అండ్ క్వీన్స్ యూనెక్స్ ఏసీ సెలూన్ ను గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం సెలున్ నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, మహేందర్ రెడ్డి,జహంగీర్ ఖాన్, ఆయిల్ కుమార్, శ్రీనివాస్ గౌడ్,దవనాకర్ గౌడ్,మహేందర్ ముదిరాజ్, ముద్దం మల్లారెడ్డి, చేవెళ్ల ప్రసాద్, నరసింహులు గౌడ్, జలపల్లి శ్రీనివాస్, బండారి శంకర్, సిద్దేశ్వర గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవుల క్యాలెండర్ ఆవిష్కరణ..



**కాప్రా, జనవరి 01 (ప్రజాజ్యోతి)** కాప్రా వీరశైవుల నూతన సంవత్సరం - 2026 క్యాలెండర్ గురువారం కాప్రా విజయ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు కొప్పునూరి బసప్ప, రాష్ట్ర అధ్యక్షులు దినేష్ పాటిల్, రాష్ట్ర సంఘం క్రమశిక్షణ సంఘం చైర్‌పర్సన్ కర్లీ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాచప్ప ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోకాపేట్‌లో నిర్మిస్తున్న భవనానికి 'వీరశైవ లింగాయత్ లింగ బలిజ బసవ భవన్' అని నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా, మండల స్థాయుల్లో వీరశైవుల కోసం ప్రత్యేక సామాజిక భవనా లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాప్రా సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహాత్మా బసవేశ్వర విగ్రహ నిర్మాణానికి రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కాప్రా సమాజం గౌరవ అధ్యక్షులు యా వపురం విశ్వనాథం, అధ్యక్ష-కార్యదర్శులు ప్యాట్ జ్ఞానేశ్వర్, గంగా ఈశ్వరయ్య, దిశాయి బందే గౌడ, కాప్రా కాలనీల సమాఖ్య ప్రతినిధి ఎంపల్లి పద్మారెడ్డి, వీరశైవ సమాజం సభ్యులు కత్తి శివానంద్, సిద్దేశ్వర, రాజేశ్వర్, మస్కరి శివ, జగదీష్, సా యి, రామ్ శెట్టి, చంద్రశేఖర్, మటం శివ, యావపురం రవి, గంగా శివ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులుగా గెలుపొందడమే కాదు ప్రజా సేవ చేయండి.

**షాబాద్ మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి.**



**షాబాద్ జనవరి 1(ప్రజా జ్యోతి)** సర్పంచిగా గెలుపొందడమే కాదు గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి వాటికి చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మాజీ జెడ్పిటిసి పట్నం తెలిపారు గురువారం రోజు కురవగూడ సర్పంచ్ సంధ్య మల్లికార్జున గౌడ్ అలాగే నరేడ్లగూడ తెరాస నాయకులు బరక బాలరాజ్ జన్మదిన వేడుకలలో ఆయన పాల్గొన్నారు ప్రజలను వారి సమస్యలను గుర్తించి వాటిని చర్యలు తీసుకొని వారి ముందు ఉండి నడిపించాలని తెలిపారు ఎవ్వరు ఎలాంటి సమస్యతో వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలకు చర్యలు తీసుకోవాలన్నారు నాయకుడు అనేవాడు ముందు నిన్ను నడిపించే విధంగా ఉండాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు నర్సింగరావు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు అండగా ఉంటా ..

**- టిడబ్ల్యూ జెఎఫ్ నాయకులతో బండారు లక్ష్మారెడ్డి..**



**కాప్రా సర్కిల్, జనవరి 01 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టులకు అండగా ఉంటానని ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులతో అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అందేలా క ృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, మేడ్చల్ జిల్లా కోశాధికారి మధు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జి రోజారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి రజినీకాంత్ గౌడ్, కె మహేందర్, కె బాలకృష్ణ పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలతో వ్యక్తిలో క్రమశిక్షణ పెరుగుతుంది

**- మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి**



**షాబాద్ జనవరి 1(ప్రజా జ్యోతి)** అయ్యప్ప మాల ధరించి 41 రోజు దీక్ష చేయడం మూలంగా వారిలో భక్తి భావంతో పాటు క్రమశిక్షణ పెరుగుతుందని మా జీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి తెలిపారు గురువారం రోజు మండల కేంద్రంలో అయ్య ప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వాములతో మాట్లాడారు మాల ధరించడం కఠినమైన విషయం కానీ మనిషిలోని అన్ని కోరికలు నశించి పోతాయని క్రమశిక్షణ భక్తి భావం పెరుగుతుందన్నారు. ఇరుముడి కార్యక్రమంలో గురు స్వాములు గిరీష నాయర్ ధర్పల్లి రవీందర్ బాలరాజ్ నర్సింలు ఉన్నారు





**చర్లపల్లి డివిజన్ బొంతు శ్రీదేవి యాదవ్ ని కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు అభిమానులు కార్యకర్తలు.- ప్రజా జ్యోతి ప్రతినిధి, చర్లపల్లి...**

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి జనవరి01 (ప్రజాజ్యోతి)**తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ నీరటి గోపాల్ పరమపదించా రు.స్థానిక గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.3వేల రూపాయలు ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది.అలాగే గ్రామ ఉప సర్పంచ్ గుమ్మడి రాజు రూ.2వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర జనార్దన్ రెడ్డి,నాగోజీ,తిరుపతి రెడ్డి,వార్డు సభ్యులు గుమ్మడి సంతోషి మల్లేష్,మేడమోని రాజు,చినుకుంట్ల రాజు,మధు,మల్లేష్,శ్రీను,క ృష?, గోసికె గిరి,గుమ్మడి చెన్నకేశవులు,గుమ్మడి రామక ృష?,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**మహేశ్వరం, జనవరి 01, (ప్రజా జ్యోతి)** నూతన సంవత్సరం సందర్భంగా కల్వకోల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కల్వకోల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు డ్వాక్రా మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



**తలకొండపల్లి జనవరి01** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో గత 15 సంవత్సరాల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేస్తున్న ఏఎంసి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా అదే మాదిరిగా నూతన సంవత్సరం సందర్భంగా తలకొండపల్లి పారిశుద్ధ్య కార్మికులకు మిట్టపల్లి సునంద చేతుల మీదుగా చీరలు గురువారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ నాయకులు నరసింహారెడ్డి వార్డు మెంబర్లు తుమ్మ నరసింహ,ప్రేమలత,ఇటమోని మల్లేష్ లత,పుట్ట పాండు ,శ్రీను,పురు షోత్తం,సురేష్,కిరణ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయ కాలనీలో చిన్నారుల న్యూ ఇయర్ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 01 (ప్రజాజ్యోతి)** నూతన సంవత్సరం 2026 సందర్భంగా హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డు లోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 లో కాలనీలోని చిన్నారులంతా కలసి కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో డాన్సులు చేస్తూ కాలనీలో సందడి చేశారు. స్నేహితులందరూ కలసి కేకును ఒకరికి ఒకరు ప్రేమను రాగాలతో ఆప్యాయతతో తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఇలా చిన్నారులందరూ కలసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడంతో చిన్నారుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్, అక్షిత, లక్కీ,రిక్కీ, తరుణ్, ఉమామహేశ్వరి, నాగశ్రీ, మహి, ధనుష్,వర్షిత, చెర్రీ, అనుప్రియ, అభినవ్, మనుశ్రీ, మోక్ష,ఐస్,

# ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్/ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కలను వెంటనే నెరవేర్చాలి

### - ప్రభుత్వానికి రాపోలు లింగస్వామి విజ్ఞప్తి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 01 (ప్రజజ్యోతి)** ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్,ఇందిరమ్మ ఇండ్లను వెంటనే గుర్తించి అర్హులైన పేద కుటుంబాలకు కేటాయించి వారి సొంతింటి కలను సాకారం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, ఆర్‌టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు లింగస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గురువారం ఆయన తన నివాసంలో మాట్లాడుతూ హైదరాబాద్‌లో అతిపెద్ద స్లమ్ ఏరియాల్లో ఒకటైన సింగరేణి కాలనీలో రాష్ట్ర నలుమూలల నుంచి ఉపాధి కోసం వలస వచ్చిన వేలాది పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని, అద్దె ఇండ్లలో ఉంటూ అదే చెల్లించలేని దయానియస్థితిలో నివసిస్తూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పెరుగుతున్న అద్దెలు నిత్యావసరాల ధరల భారం కారణంగా పేదల జీవనం మరింత కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, గతంలో కొద్ది మందికే ఇండ్లు కేటాయించారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించినా,సర్వే ప్రక్రియ పూర్తిస్థాయిలో జరగకపోవడంతో అనేక మంది అర్హుల పేర్లు సర్వే జాబితాల్లో నమోదు కాలేదని పేర్కొన్నారు.దీంతో తమకు ఎప్పుడైనా సొంత ఇల్లు దక్కుతుందా? లేదా? అనే అనిశ్చితిలో పేద కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేళ్లు కావస్తున్నా కానీ ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఇప్ప టికీ పూర్తి స్థాయిలో కేటాయిం చకపోవడం పేదల పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు.ఒకవైపు అద్దె భారం,మరోవైపు ఆర్థిక కష్టాలతో పేద ప్రజలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని,ఇకనైనా ప్రభుత్వం ఆలస్య ం చేయకుండా తక్షణమే చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పూర్తి స్థాయి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి పేద కుటుంబాన్ని గుర్తించి, ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్లను వెంటనే కేటాయించాలని, తద్వారా పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాపోలు లింగస్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే కాలె యాదయ్య కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - సురంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి
### - యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి లడ్డు ప్రసాదం అందించిన యాదగిరి చారీ



**మొయినాబాద్, జనవరి 01( ప్రజా జ్యోతి)** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను సురంగల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చించల్ పేట లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి లడ్డూ ప్రసాదం ఎమ్మెల్యే కాలె యాదయ్యకు అందజేశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలసిన వారిలో సురంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు, విక్రమ్ రెడ్డి, యాదగిరి చారి, సందీప్ ఉన్నారు.

# భూదేవినగర్ షాలెం ప్రార్థనా మందిరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా



**బోయిన్‌పల్లి, జనవరి 1(ప్రజా జ్యోతి):** భూదేవినగర్‌లోని షాలెం ప్రార్థనా మందిరంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సబిత, అనిల్ కిషోర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పాస్టర్లు నర్సయ్య, భాగేశ్వర్ రావు, రవీ, కుమార్, వెంకట్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయశేఖర్, ప్రభాకర్, రాము, జనార్ధన్, మైవన్, జెడి నర్సింగ్, అనిల్ కుమార్, జాంధర్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.



# ఘనంగా మారోజు వీరన్న జయంతి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కుల వర్గ నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త, సామాజిక తెలంగాణ స్వాప్నికుడు, లాల్ నీల్ ఐక్యతను ఆనాడే బోధించిన మారోజు వీరన్న 64వ జయంతిని ఎల్బీనగర్ లోని మహనీయుల కూడలి లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో వీరన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి మాట్లాడుతూతాడిత, పీడిత జన బానిస సంకెళ్ల విముక్తికై చివరి శ్వాస వరకు పోరాడిన నాయకుడు మారోజు వీరన్న. కులవర్గ జమలి పోరాట సిద్ధాంతంతో దళిత బహుజన ఐక్యతను సాధించేందుకు వీరన్న చేసిన కృషి చిరస్మరణీయమైనదని వారు అన్నారు. బహుజన రాజ్యాధికారాన్ని సాధించే దశలో దళిత, బహుజన, ఆదివాసీ, మహిళా వర్గాలను ఐక్యం చేసి వారిని బలీయమైన సామాజిక రాజకీయ నిర?యాత్మక శక్తిగా, చివరికి రాజ్యాధికార శక్తిగా మార్చాలని కలలుగన్న వీరన్న రాజ్యం చేతిలో బలి అవ్వటం, అట్టడుగు వర్గాలకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల కూడలిలో త్వరలోనే మారోజు వీరన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామని, ఆ విగ్రహం బహుజన ఆత్మగౌరవ ప్రతీకగా చిరస్థాయిగా నిలబడుతుందని, తెలంగాణ సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా మారుతుందని వారు తెలియజేశారు. బొమ్మ రఘురాం నేత మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, కరివిరాల కొత్తగూడెం గ్రామంలో జన్మించిన వీరన్న, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పోషక గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి విద్యార్థి నాయకుడిగా, ప్రగతిశీల ఉద్యమాలను నిర్మించారని, పి.డి.ఎస్.యు అధ్యక్షుడిగా పనిచేసిన వీరన్న బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన ఆలోచన విధానాన్ని వారు కొనియాడారు. చామకూర రాజు మాట్లాడుతూ 1996లో తెలంగాణ మహాసభ స్థాపించి తెలంగాణలో వలస ఆధిపత్య, అగ్రకుల దోపిడీ పాలన పోవాలని, బహుజన రాజ్యం స్థాపించాలని పిలుపునిచ్చిన వీరన్న మలిదశ తెలంగాణ ఉద్యమానికి విత్తనాలు చల్లిన మహనీయుడని వారు అన్నారు. అందోజు శంకరాచారి మాట్లాడుతూ సామాజిక అసమానతలు, దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన ఒక బహుజన నాయకుడు, దళిత బహుజనల ఆత్మగౌరవ పతాక మారోజు వీరన్న దుస్స యాదగిరి మాట్లాడుతూ వీరన్న మహా మేధావి అని ఇండియాలో ఏం చేయాలనే గ్రంథాన్ని రచించిన ఆయన పాటలు వేలాది మంది విద్యార్థులను, ప్రజలను ఉద్యమం వైపు నడిపించాయని, ఈ దేశంలో కొత్త ఉద్యమాలకు రూపకల్పన చేసి నూతన ప్రజాస్వామ్య విప్లవానికి నాంది పలికారని వారు అన్నారు. కె.వి గౌడ్ మాట్లాడుతూ దళిత ఉద్యమాలు, మండల్ అనుకూల ఉద్యమాలు, తెలంగాణ సాధన ఉద్యమాలు, క్యాపిటేషన్ ఫీజు వ్యతిరేక పోరాటాల్లో పాల్గొని వేలాది మంది ఉద్యమకారులను తయారు చేశాడని, తెలంగాణలో కుల సంఘాలకు వీరన్న మూల పురుషుడని వారు అన్నారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ అధ్యక్షులు కొండోజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ ఉద్యమ కార్యాచరణ, తెలంగాణ సమాజంలో మార్పు కోసం వీరన్న చూపిన కార్యాచరణ అపారమైనదని, పీడిత ప్రజలను ఐక్యం చేయడానికి బహుజన ఐక్యత అనివార్యమని వారు అన్నారు. విశ్వకర్మ జాతిలో వీరన్న జన్మించినందుకు గర్విస్తున్నామని, వీరన్న స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధనకు, విశ్వకర్మలు ముందు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ యువజన విభాగం అధ్యక్షులు మునిగంటి త్రినాథ్ చారి, రిటైర్డ్ రీజినల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ప్రగతి నగర్ విశ్వకర్మ నాయకులు రమేష్ ఆచారి, పట్నాల వెంకటరాజు, వార్డ్ మెంబర్ శానకొండ మల్లికార్జున్, పాలోజు కార్తీక్, పవన్ కుమార్, కైరోజు లక్ష్మీనారాయణ, ఆర్ కె, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లు పార్లమెంట్ లో ఆమోదం తెలపాలి

**బోడుప్పల్ మేడ్చల్ మల్కాజిగిరి** మన భారత దేశం కు ప్రధాని గా గద్దె ఎక్కిన శ్రీ మోడీ గారు బిసి ఐనను తమ పడుకోండు ఏళ్ల లో బిసి ల ఆర్థిక స్థితి రాజకీయ మనుగడ కోసం పని చేయక అగ్ర వరా?ల కి రిజర్వేషన్ కై ఆమోదం తెలుపడం పై తెలంగాణ సిఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ లో బిసి లకు 42%రిజర్వేషన్ ల కై బిల్లు పెట్టి అసెంబ్లీ ద్వారా ఆమోద ముద్ర వేయించి గవర్నర్ ద్వారా బిల్లు అధికారం గా ప్రవేశ పెట్టడం పై రాష్ట్ర పతి ఆమోదముద్ర కై సిఎం శ్రీ రేవంత్ సార్ న్యూ ఢిల్లీ లో నీ జంతర్ మంతర్ వద్ద దీక్ష ధర్నా చేస్తూ రాష్ట్ర పతి అప్పాయింట్ మెంట్ ద్వారా బిసి బిల్లు ఆమోదం కై కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి గారికీ మా బిసి సమాజము గర్విస్తూ స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత గిరిజనుల పట్ల షెడ్యూల్ కాస్ట్ వారికి రాజకీయ పోటీ పై ఆర్టికల్ ద్వారా ఆమోద ముద్ర వేస్తె నేడు వారు శాసన సభ్యులనుండి సిఎం వరకు పరిపాలన పై అభినవ అంబేద్కర్ ఐన శ్రీ రేవంత్ సిఎం గారి గా మా బిసి లకు ఇస్తున్న గౌరవ మర్యాద పై తెలంగాణ లో నీ సిరిసిల్ల కరీంనగర్ సికింద్రాబాద్ భువనగిరి గద్వాల్ హుజరాబాద్ మేడ్చల్ నియోజకవర్గం లోనీ అసెంబ్లీ సీట్లు బిసి నియోజకవర్గం గా మరియు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లని బిసి నియోజకవర్గం గా రిజర్వేషన్ ద్వారా మా బిసి లు రాజ్యాధికారం పై సిఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు మా పద్మశాలి కమ్యూనిటీ కై పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయం పై మా పద్మశాలి లో మహిళలు నేడు అన్ని రంగాల్లో మగాళ్ల కి దీటు గా రాణించడం పై పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ పదవి నీ మహిళ కే రిజర్వేషన్ పై అఖిల భారత పద్మశాలి సొసైటీ ద్వారా సిఎం గారికీ విజ్ఞప్తి చేస్తూ బిసి బిల్లు ఆమోదం పై తెలంగాణ సిఎం శ్రీ రేవంత్ రెడ్డి కృషి నీ మా బిసి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ రాజీవ్ యువ వికాసం లో బిసి లకు ఇవ్వబోతున్న ఎళీళీణం త్వరగా విడుదల పై సిఎం శ్రీ రేవంత్ సార్ కు మాధ్యమం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము నమస్కారం లతో జై బిసి జై జై



పద్మావతి,,, మీ కే -తులసి దాస్ హై కోర్ట్ న్యాయవాది పోపా పద్మశాలి సొసైటీ హైదరాబాద్ కార్యదర్శి ొ8500499999 .2.అసలఅంజయ్య బిసికమ్యూనిటీ కార్యదర్శి (ఫిర్జాదిగూడ )4జన్ను ప్రవీణ్ పద్మశాలి సొసైటీ విద్యా వంతులవేదిక కార్యదర్శి బోడుప్పల్ మేడ్చల్ జిల్లా... 5 కిరణ్ కే ఫిర్జాదిగూడ బిసి కమ్యూనిటీ కార్యదర్శి 6బైరి ప్రదీప్ బీటెక్ పద్మశాలి సొసైటీ విద్యా వంతుల వేదిక కార్యదర్శి మంచి రియల్ జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం )7 గద్దె వెంకటరామయ్య బిసి సంఘాల పట్టణ కార్యదర్శి ఖమ్మం 8 అదిచర్ల రాజు తెలంగాణ పద్మశాలి పోపా కార్యదర్శి కొత్త గూడెం 9 కొంపల్లి రమేష్ బిసి సంఘాల మంది మరి కార్యదర్శి మంచి రియల్ జిల్లా 10 కొలిపాక శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ హైదరాబాద్ నియోజకవర్గం బిసి నాయకులు (అఖిల భారత పద్మశాలి సొసైటీ (కంద కట్ల స్వామి చైర్మన్ సార్ )జాతీయ ప్రతినిధి 7601044470ఏ kolipaka ksr (x )

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి):** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ, మాజీ శాసనసభ ఉపసభాపతి, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా డాక్టర్ సామల హేమ మాట్లాడుతూ, గడిచిన ఏడాదిలో నేర్చుకున్న గుణపాఠాలను దృష్టిలో పెట్టుకొని కొత్త ఆశలు, కొత్త ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని అన్నారు. రాబోయే సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యాలు, ఆనందాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని, నూతన సంవత్సరం సార్థకంగా ఉండాలని ఆమె కోరారు.



## ఎమ్మెల్యేను కలిసిన వీరన్నపల్లి సర్పంచ్



**తలకొండపల్లి జనవరి01 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరం పురస్కరించుకొని తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామ సర్పంచ్ కడారి రామకృష? యాదవ్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందరరేగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి లక్ష్మన్ యాదవ్, మిన్నాల భరత్, బండారి అనిల్, కడవంచి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో బాధితుడిని పరామర్శించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన పల్లి, జనవరి 1 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలో అంజయ్య నగర్‌కు చెందిన రమేష్ అనే వ్యక్తిని డిసెంబర్ 31 రాత్రి కొంతమంది వ్యక్తులు కలిసి గొడవ పడి తీవ్రంగా కొట్టిన ఘటన చోటుచేసుకుంది. గాయాల పాలైన రమేష్ ను ఓల్డ్ బోయిన్ పల్లి లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా, ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాస్పిటల్‌కు వెళ్లి బాధితుడు రమేష్‌ను పరామర్శించారు. ఈ సందరరేగా ఆయన రమేష్‌కు ధైర్యం చెప్పారు. అదే విధంగా సెక్రటరీ హరినాథ్, పోచయ్య కూడా బాధితుడిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 2026 నూతన సంవత్సరం సందరరేగా పద్మశ్రీ మందకృష్ణమాదిగకు శుభాకాంక్షలు



**బోయిన్ పల్లి, జనవరి 1 (ప్రజా జ్యోతి):** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ అధినేత, మహాజన నాయకులు పద్మశ్రీ మందకృష్ణమాదిగని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఈ ఎఫ్ నాయకులు పాల్గొని, నూతన సంవత్సరంలో ఉద్యమం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఎమ్మార్పీఎస్ చేపడుతున్న కార్య క్రమాలు మరింత విజయవంతం కావాలని ఈ సందరరేగా అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఇటిక శ్రీకిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు, కాంటోన్మెంట్ ఇంచార్జి పాల్గొని పద్మశ్రీ మందకృష్ణమాదిగకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తదానం డాక్టర్ సంపత్ కుమార్ కే సాధ్యం

**-వయస్సుకు రెట్టింపుగా రక్తదానం చేసిన సేవకుడు**

**-ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిలా**

**-2026 జనవరి నాటికీ 164 సార్లు రక్తదానం**



**తాండూరు జనవరి 1ప్రజా జ్యోతి :–** రక్తదానం చేయడం డాక్టర్ సంపత్ కుమార్ కే సాధ్యం అనేలా అనేక మందికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. గురువారం రోజు 2026 నూతన సంవత్సరంలో మొదటి రోజున ఓ ప్రాణాన్ని రక్షించడం కోసం హైదరాబాదులోని ఓ ఆసుపత్రికి వెళ్లి స్వయంగా రక్తదానం చేసి ఆత్మబంధు వుగా నిలిచారు. ఈ సందర రేగా బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాకుడు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ తనకు దేవుడు ఇచ్చిన వరం ఇంతమందికి రక్తదానం చేయడమేనని చెప్పారు. ఆపదలో ఉన్న ఎంతో మందికి అవసరం ఉన్న రక్త నమూనా లభించక పోగా తనకు ఈ అవకాశం రావడం ఎంతో సంతోషాన్ని నింపిందన్నారు. 31డిసెంబర్ 2025 బుధవారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో గల స్టార్ హాస్పిటల్ నందు ఖమ్మం వాస్తవ్యులు సిరపురపు వెంకటేశ్వరరావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన సమయంలో అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరమని పేషంట్ సోదరి ప్రవళిక అనే మహిళ రక్తం అవసరమని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని డాక్టర్ సంపత్ కుమార్ వివరించారు. ఇది నిజమా కాదా అనే దానిపై స్వయంగా ఫోన్ నెంబర్ కు సంప్రదించి హైదరాబాద్ వాస్తవ్యులు బుయ్యని పెద్ద భరత్ రెడ్డి ద్వార తెలపడంతో తక్షణమే స్పందించి అర్ధరాత్రి అని కూడా చూడకుండా బయలుదేరి రక్తదానం చేసి నిండు ప్రాణానికి భరోసా ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఇప్పటి వరకు 164వ సారి రక్తదానం చేసానని చెప్పారు. దీంతో ఆ కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రి వర్గాలు సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసినట్లు చెప్పారు.

## శాంతి సంవృద్ధి సందేశంతో కేసారం మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు, కేక్ కటింగ్, క్యాలెండర్ ఆవిష్కరణ



**మోమిన్ పేట్ జనవరి 1 (ప్రజా జ్యోతి)** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేసారం గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రూబేన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, సమృద్ధి నింపాలని దేవుని ఆశీస్సులు కోరారు.ప్రార్థన అనంతరం పాస్టర్ రూబేన్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర రేగా 2026 సంవత్సరానికి సంబంధించిన చర్చి క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో చర్చి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతించారు. పరస్పర స్నేహభావం, ఐక్యతతో ముందుకు సాగాలని, నూతన సంవత్సరం అందరికీ సుఖసంతోషాలు, శుభఫలితాలు అందించాలని పాస్టర్ రూబేన్ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో, ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది.

# వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి

**- తల్లిదండ్రుల సేవలోనే నిజమైన ఆనందం :సీపీ సజ్జనర్**








**సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 1 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సర వేడుకలను ఆడంబరాలకు దూరంగా, సేవాభావంతో జరుపుకోవాలన్న సంకల్పంతో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ గురువారం నిరాడంబరంగా న్యూ ఇయర్‌ను గడిపారు. నూతన సంవత్సరం సందర రేగా ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి కరా?నలోని ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ ృద్ధాశ్రమం, హెల్త్‌కేర్ సెంటర్‌ను ఆయన సందర్శించారు.అక్కడ ఆశ్రయం పొందుతున్న 48 మంది వృద్ధులకు పోలీస్ అధికారులతో కలిసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, కొంతసేపు ఆత్మీయంగా గడిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నెల రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియ౼ర్ నటి పావలా శ్యామలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ తీసుకుని ఆర్కే ఫౌండేషన్ హెల్త్‌కేర్ సెంటర్‌లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న సీపీ సజ్జనర్, మానవతా ద ృక్పథంతో స్పందించిన ఏసీపీ రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆశ్రమంలో చికిత్స పొందుతున్న పావలా శ్యామలను సీపీ ఆత్మీయంగా పలకరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర రేగా సీపీ మాట్లాడుతూ.. వృద్ధులను అక్కున చేర్చుకుని గత 18 ఏళ్లుగా సుమారు 15 వేల మందికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ రామక ృష?ను అభినందించారు.కన్నవారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత పిల్లలదేనని స్పష్టం చేశారు. ఆధునిక జీవనశైలి, ఉద్యోగ ఒత్తిడుల కారణంగా తల్లిదండ్రులను వ ృద్ధాశ్రమాలకు పరిమితం చేయడం సరికాదన్నారు. మనల్ని పెంచి పెద్ద చేసిన వారి త్యాగాలను విస్మరించవద్దని, వ ృద్ధాప్యంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు.. పిల్లల ఆప్యాయత మాత్రమేనని గుర్తుచేశారు. వ ృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలని ఆకాంక్షిస్తూ, తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా, దైవంగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, అదనపు డీసీపీ అశోక్, తిరుమలగిరి ఏసీపీ రమేష్, కారా?నా ఇన్‌స్పెక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన గెలుపు గర్జన ఉస్మానియా యూనివర్సిటీలో బీఎస్పీ వీరులకు ఘన సన్మానం

మోమిన్ పేట్ జనవరి 1 (ప్రజా జ్యోతి)
స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులతో పాటు ఓడిన అభ్యర్థులను కూడా మంగళవారం రోజున హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని నాన్ టీచింగ్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ప్రజాసేవ లక్ష్యంగా పోటీ చేసి బహుజన ఉద్యమానికి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర రేగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలుపు%--%ఓటములు తాత్కాలికమేనని, కానీ బహుజన సిద్ధాంతాల కోసం పోటీ చేయడమే నిజమైన విజయం అని పేర్కొన్నారు. గెలిచిన వారితో పాటు ఓడిన అభ్యర్థులను కూడా సన్మానించడం ద్వారా పార్టీ ఐక్యత, సమానత్వం, పోరాట స్ఫూర్తిని చాటిందన్నారు.

ఈ కార్యక్రమం బహుజన శక్తికి ప్రతీకగా నిలిచిందని, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అత్తర్ సింగ్ .సురేష్ ఆర్య.రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్.దయానంద్ రావు, కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్.బాలయ్య. నిషాని రామచంద్రం వికారాబాద్ జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్. వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు గుజ్జరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**- కేకు కట్ చేసి వేడుకలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహామేహ్రా**



వికారాబాద్ ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర రేగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తోపాటు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల ఛేదనలో పోలీస్ సిబ్బంది చూపిన అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. 2026 సంవత్సరంలో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టూల్స్, సైబర్ అవగాహనను వినియోగించి ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ సలావ్ ద్దిన



ధారూర్ జనవరి 01(ప్రజా జ్యోతి)మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సలావుద్దీన్ నూతన సంవత్సరం సందర్భంగా గవర్నమెంట్ చీఫ్ అడ్వైజర్ వేణుగోపాల్ చారి. మాజీ హోంమంత్రి మైముద్ అలీ. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ?రావు. మల్లారెడ్డి. రాజశేఖర్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. పాతేనాగర్ నగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్.లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పాతే నాగర్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీన్.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ జనవరి 1 ప్రజా జ్యోతి**అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన బషీరాబాద్ మండలానికి చెందిన ఎక్మాయి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఈ సందర్భంలో ఎక్మాయి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు యువకులు కలిసి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,ఎక్మాయి గ్రామ సర్పంచ్, మాజీ ఎంపిటిసి కాశప్ప వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పుట్టినరోజు జరుపుకున్న 7వ వార్డు మెంబెర్ రాగి చెట్టు శ్రీనివాస్





**మోమిన్ పెట్ జనవరి 1 (ప్రజా జ్యోతి)** ఈరోజు మోమిన్ పేట్ మండలం దుర్గం చెర్వు గ్రామంలో వార్డు మెంబెర్ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన దుర్గం చెర్వు గ్రామం ప్రజలు ఈ కార్యక్రమంలో వెల్ చల్ దుర్గం చెర్వు మాజీ ఎంపీటీసీ సాయమొల్ల కుశల్ కుమార్ మార్పల్లి %ూఎష% డైరెక్టర్ వెంకట్ దుర్గం చెర్వు దేవాలయం చైర్మన్ రమేష్ గారు వార్డు మెంబెర్స్ మణెమ్మ ఆనందం ప్రభాకర్ లాల్ ఫక్రదినార్టీ మోమిన్ పేట్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ సహేందర్ కృష? శ్రీకాంత్ ప్రవీణ్ జనార్దన్ జంగన్న శంకరన్న లక్షన్ శ్రీనివాస్ మొగులయ్య కిష్టయ్య వెంకటయ్య విజయ్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ లకు అతీతంగా కలసి మెలసి ఘనంగా నిర్వహించడం జరిగింది



## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని

### ప్రత్యేకపూజలో మాజీ ఎంపీపీ దంపతులు కరుణఅజయ్ ప్రసాద్



**బషీరాబాద్ జనవరి 01 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు పొందడంజరిగింది. ఈ సందర్భేలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషులతో పాడిఓపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కోరుకుంటున్నామని అన్నారు.

## మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 01(ప్రజా జ్యోతి)**: గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని హైదరాబాద్‌లోని వారి నివాసంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ మెతుకు ఆనంద్ తో పాటు పలువురు పార్టీ నాయకులు ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకలాపాలు, ప్రజాసమస్యలపై సానుకూలంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భేగా సబితా ఇంద్రారెడ్డి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. నూతన సంవత్సరంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



**బషీరాబాద్ జనవరి 01 ప్రజా జ్యోతి** పేకాట ఆడుతున్న ఆరుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో, గొట్టిగ ఖుర్దు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గల చావడి వద్ద, అదే గ్రామానికి చెందిన నక్క ఈరప్ప, దేవనూర్ రాములు, తెలుగు అంజిలప్ప, మాల రాములు, మాల వెంకటప్ప, కురువ లింగప్ప అనే ఆరుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం అందింది. ఆ సమాచారాన్ని తెలుసుకున్న బషీరాబాద్ పోలీస్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రెండు సెట్స్ పేక ముక్కలు నగదు రూ. 1,770/- స్వాధీనం చేసుకొని, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు.